| Publication | Edition | Page No: | Date |
|---|---|---|---|
| Sakshi (Telegu daily newspaper) | Hyderabad | 14 | 18 June 2010 |

## మాన్య ఎడ్యుకేషన్ నుంచి మరిన్ని శాఖలు



హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: జీమ్యాట్, టోఫెల్, జీఆర్ఈ వంటి ప్రవేశ పరీక్షలకు శిక్షణనిస్తున్న మాన్య ఎడ్యుకేషన్ దేశవ్యాప్తంగా మరిన్ని శాఖలను ఏర్పాటు చేయనుంది. ఇప్పటికే ఈ సంస్థకు అన్ని మెట్రో నగరాలతోపాటు హైదరాబాద్, గుర్గావ్, చండీగఢ్‌లలో 20 కార్యాలయాలున్నాయి. వచ్చే ఏడాది మార్చి నాటికి కొత్తగా 8 శాఖలను ఏర్పాటు చేస్తుండగా, వీటిలో మూడు రాష్ట్రంలో ఉండబోతున్నాయని మాన్య ఎడ్యుకేషన్ ఎండీ ఆరాధన కే మాహ్నా గురువారమిక్కడ మీడియాకు తెలిపారు. విదేశాల్లో విద్యనభ్యసించాలని మారుమూల ప్రాంతం విద్యార్థులు సైతం ఆసక్తి కనబరుస్తున్నారని, ఈ నేపథ్యంలో ద్వితీయ, తృతీయ శ్రేణి పట్టణాలకు విస్తరిస్తామని ఆమె చెప్పారు.